

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 11-08-2025 | సంపుటి - 24 | సంచిక - 96 | రూ : 4 | పేజీలు: 8

# బస్తీలు మునగొద్దు..



2లో

- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిద్దాం
- భారీ ట్రంకు లైన్లతో వరద ముప్పును తప్పించండి
- గంగుబాయి బస్తీ కుంటను పునరుద్ధరించండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2లో

## అమెరికా తప్ప.. మిగతా అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గళం

- ఐరాస భద్రతా మండలిలో గాజాపై వాడీవేడి చర్చ

ఐరాస: ఒక్క అమెరికా తప్ప ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలన్నీ గాజా సిటీని స్వాధీనం చేసుకోవాలంటూ ఇజ్రాయెల్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టాయి. ఆదివారం భద్రతా మండలి అత్యవసర సమావేశంలో గాజా పరిస్థితిపై సమీక్ష జరిగింది. ఇజ్రాయెల్ సైనిక విస్తరణను ఫ్రాన్స్, బ్రిటన్, చైనా, రష్యా

తరువాయి 2లో



## చకచకా... 'అడవితల్లి బాట'!

### గిరిజన ప్రాంతాల్లో రూ.1,000 కోట్లతో చేపట్టిన రహదారుల పనులను వేగవంతం చేయండి

- అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశం

అమరావతి: డోలీ రహిత గిరిజన ప్రాంతాలే లక్ష్యంగా చేపడుతున్న రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఈ పనులు పూర్తయితే 652 గిరిజన ఆవాసాలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. గిరిజన గ్రామాల్లో 'అడవితల్లి బాట' పేరుతో చేపట్టిన కొత్త రహదారుల పనుల పురోగతిపై పంచాయతీరాజ్,

తరువాయి 2లో

## బనకచర్లను అడ్డుకుంటాం..

- తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతాం
- దేవాదుల పూర్తికి ప్రాధాన్యం: భట్టి, ఉత్తమ్

మహబూబాబాద్, మధిర, మధిర : తెలంగాణకు నష్టం కల్గించే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ ఫిర్యాదుతో బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు నిలిచిపోయాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును కట్టి తీరుతామని.. పనులు ప్రారంభించ

తరువాయి 2లో





2లో

## త్వరలోనే టాప్-3లోకి పరుగులు పెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ

: బెంగళూరు పర్యటనలో ప్రధాని మోదీ

- ట్రంప్ 'డెత్ ఎకానమీ' వ్యాఖ్యలకు పరోక్ష సమాధానం



## 'హంద్రీనీవా'లో కృష్ణమ్మ పరవళ్లతో మనసు పులకిస్తోంది

- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: రాయలసీమ జిల్లాల్లోని 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీనీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సమయంలో కాలువల విస్తరణ పనులు చేపట్టడంతో ఈ సీజన్‌లో చివరి భూమికీ నీరందించాలనే కల సాకారమవుతోందని ఎక్స్ వేదికగా ఆదివారం వెల్లడించారు. "ప్రతి ప్రాజెక్టూ నిండేలా, ప్రతి చెరువుకూ నీరందేలా, చివరి భూముల్ని తడిపేలా కృషిచేస్తున్నాం. గరిష్ఠ సామర్థ్యంతో హంద్రీనీవా కాలువల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలు, ఆకాంక్షలను తీరుస్తున్నాయి" అని సీఎం వివరించారు. నీటి విడుదల వీడియోను పోస్టుకు జతచేశారు.

## భారత రాష్ట్ర సమితి సున్నా.. మేమే ప్రత్యామ్నాయం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్: రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పని సున్నా అయ్యిందని, తెలంగాణలో భాజపా ప్రత్యామ్నాయంగా మారుతోందని, కమలం పార్టీ 'గేట్ వే ఆఫ్ తెలంగాణ' కానుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు అన్నారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో అచ్చంపేట మాజీ శాసనసభ్యుడు గువ్వల బాలరాజు భాజపాలో చేరిన సందర్భంగా రామచందర్‌రావు ఆయనకు పార్టీ కండువా కప్పి, ప్రాథమిక సభ్యత్వం ఇచ్చారు. అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ.. "భాజపా తెలంగాణలో సున్నా అయ్యిందని ఒకప్పుడు భారత రాష్ట్ర సమితి

తరువాయి 2లో



# బనకచర్లను అడ్డుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

బోతున్నామన్నారు. ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద నిర్మించిన సమ్మక్క సాగర్ బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టును ఆదివారం వారు సందర్శించి సమీక్షించారు. అంతకుముందు ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడు గ్రామ సమీపంలోని వైరా నదిపై రూ.630 కోట్లతో నిర్మించనున్న జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసి బహిరంగ సభలో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా ఏపీ ప్రభుత్వం రోజుకు 11 టీఎంసీల నీటిని ఆంధ్రాకు తరలిస్తే 25 రోజుల్లో శ్రీశైలం జలాశయం ఖాళీ అవుతుందని, దీనివల్ల నల్గొండ, ఖమ్మం జిల్లాల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. భద్రాచలం డివిజన్‌లోని గిరిజనులు నివసించే ఏడు మండలాలను పక్కకు పెట్టాలని నాడు సోనియాగాంధీకి విజ్ఞప్తి చేయగా పునర్విభజన చట్టంలోంచి ఆ ఏడు మండలాలను మినహాయించారని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి తో కలిసి దొంగచాటుగా ఆర్డినెన్స్ తెచ్చాయని... గిరిజనుల రెండు లక్షల ఎకరాలను పోలవరానికి ధారాదత్తం చేశారని భట్టి ఆరోపించారు. నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని.. ఆ పార్టీ నాయకులు దీన్ని వక్రీకరించి న్యాయవ్యవస్థను అవమానపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

**దేవాదులపై త్వరలో ఉన్నతస్థాయి సమీక్ష**

దేవాదుల ప్రాజెక్టు మూడో ఫేజ్‌లో పనులు చేపట్టాల్సి ఉందని.. 2800 ఎకరాలు సేకరించాలని..రూ.67 కోట్ల పరిహారం, రూ.179 కోట్ల బిల్లుల బకాయిలున్నట్లు అధికారులు మంత్రుల దృష్టి తెచ్చారు. అసంపూర్తి పనుల గురించి ఎమ్మెల్యేలు ప్రస్తావించగా.. వాటిపై మూడు రోజుల్లో నివేదికలు ఇవ్వాలని.. పది రోజుల్లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిద్దామన్నారు. దేవాదుల పనులు పూర్తి చేయటానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. బిల్లుల విడుదలపై మంత్రులు హామీ ఇచ్చారు. ప్రారంభ సమయంలో దేవాదుల 38.16 టీఎంసీలతో 5.57 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పెట్టుకున్నామని.. కానీ పది జిల్లాల్లోని 17 నియోజకవర్గాల్లో పది లక్షలకు పైగా ఎకరాల ఆయకట్టుకు నీళ్లివ్వాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో నీటి కేటాయింపులు 38.16 టీఎంసీల నుంచి 7580 టీఎంసీలకు పెరగాల్సి ఉందన్నారు. ఈ మేరకు సీడబ్ల్యూసీకి నివేదించామన్నారు. సమ్మక్కసాగర్ బ్యారేజీ నుంచి నీటిని తీసుకునేలా అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఇచ్చంపల్లి పూర్తికి నిధులివ్వాలని.. గోదావరికావేరి నదుల అనుసంధానానికి సహకరించాలని కేంద్రాన్ని కోరినట్లు, దీనిని సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, దొంతుమాధవరెడ్డి, మురళీనాయక్, రాందాస్‌నాయక్, మట్టా రాగమయి, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

# చకచకా 'అడవితల్లి బాట'!

(మొదటిపేజీ తరువాయి)

గ్రామీణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో ఆయన ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'పీఎం జన్‌మన్ పథకంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, ఉప ప్రణాళిక నిధులతో కలిపి మొత్తం రూ.1,005 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రహదారుల పనులు రెండు దశల్లో చేపట్టాం. ఈ పనుల విషయంలో అధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలి. రెండు వారాలకోసారి అధికారులు సమీక్షించి పురోగతిపై నివేదిక ఇవ్వాలి. రహదారుల నిర్మాణానికి అటవీశాఖ నుంచి రావలసిన అనుమతులపై త్వరలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటాం' అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**సవాళ్లను వివరించిన అధికారులు**

కొండలపై ఉన్న ఆవాసాలను అనుసంధానిస్తూ కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టడంలో ఎదురవుతున్న సవాళ్లను అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఏజెన్సీలో వర్షాలు కురుస్తున్నందున పనుల్లో వేగం తగ్గిందని వివరించారు. 186 పనులు చేపట్టగా మరో 20 పనులు టెండర్ దశలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# అమెరికా తప్ప.. మిగతా అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా గళం

(మొదటిపేజీ తరువాయి)

ఖండించాయి. గాజా సిటీని స్వాధీనం చేసుకోవడం తప్పు అని, ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని ఇజ్రాయెల్‌ను బ్రిటన్ కోరింది. ఫ్రాన్స్ కూడా అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. గాజా ఆక్రమణను చైనా తప్పుబట్టింది. నిర్లక్ష్యంగా ఉద్రికత్తలను పెంచడాన్ని రష్యా ఆక్షేపించింది. అమెరికా మాత్రం ఇజ్రాయెల్‌ను సమర్థించింది. గాజాలో హింసకు హమాసే కారణమని తెలిపింది.

**స్వాధీనం తప్పనిసరి: నెతన్యాహు**

హమాస్‌ను అంతం చేయాలంటే గాజా సిటీని స్వాధీనం చేసుకోవడం మినహా తమకు మరో మార్గం లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. యుద్ధం ముగించడానికి ఇది మెరుగైన మార్గమని అన్నారు. ''గాజాను ఆక్రమించడం మా లక్ష్యం కాదు. స్వేచ్ఛను కల్పించడం లక్ష్యం'' అని తెలిపారు.

# ఆర్టీసీకి అదిరే గి'రాఖీ'!

* ఒక్కరోజులోనే 66 లక్షల మంది ప్రయాణం
* 122% ఓఆర్.. రూ.33.40 కోట్ల ఆదాయం

హైదరాబాద్: రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్లు.. కట్టించుకునేందుకు అన్నదమ్ములు లక్షల సంఖ్యలో ప్రజారవాణా సంస్థ బస్సులను వినియోగించుకున్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66.39 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. మహిళల 'జీరో' టికెట్లే ఏకంగా 45.61 లక్షలు జారీ అయ్యాయి. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా సంస్థకు రూ.33.40 కోట్ల ఆదాయం వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ రోజుల్లో 5557 లక్షల మంది ప్రయాణికులతో 95% సీట్ల భర్తీ నిష్పత్తి (ఓఆర్) ఉంటుండగా.. రాఖీ పండగ రోజున 66 లక్షల మందితో 122% ఓఆర్ నమోదైంది. గతంలో మహిళలు రాఖీపౌర్ణమి రోజున ఆర్టీసీ బస్సు, ఆటో, జీపు, కారు.. ఏది దొరికితే అందులో వెళ్లేవారు. ఈ ఏడాది మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకంతో ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించారు. జిల్లాల్లో సరిపోకపోవడంతో సిటీ బస్సులను పెద్దసంఖ్యలో పంపించారు. శనివారం ఊళ్లకు వెళ్లిన మహిళల తిరుగు ప్రయాణానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.




# బస్తీలు మునగొద్దు



హైదరాబాద్, అమీర్‌పేట న్యూస్‌టుడే: హైదరాబాద్ నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. భారీ ట్రంక్ లైన్లు నిర్మించి అమీర్‌పేట వరద ముంపు సమస్యను పరిష్కరించాలని అధికార యంత్రాంగాన్ని ఆయన ఆదేశించారు. భూగర్భ వరద లైన్ల సామర్థ్యాన్ని పెంచాలని, మురుగునీటి పైపులైన్ల వ్యవస్థను పునరుద్ధరించి బస్తీల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వెంటనే ప్రణాళిక రూపొందించి, పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్, కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, మధురానగర్ నుంచి వచ్చే వరద.. రోడ్లను, మైత్రివనం కూడలిని, బస్తీలను ముంచెత్తకుండా.. నీరంతా భూగర్భ మార్గంలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వరద నీటికి తగ్గట్టుగా నాలాలు లేక దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్య పరిష్కారానికి వెంటనే అవసరమైన చర్యలు ప్రారంభించాలని జీహెచ్‌ఎంసీ ఇంజినీర్లను ఆదేశించారు. గత కొన్ని రోజులుగా మైత్రివనం వద్ద నడుములోతు వరద నిలవటం... కార్లు, బస్సులు అందులో చిక్కుకుపోవడం... శనివారం నాటి వానతో మైత్రివనం వెనుక ఉన్న బస్తీలు నీట మునగడంతో సీఎం నేరుగా రంగంలోకి దిగారు. బుద్ధనగర్, శ్రీనివాసనగర్, గంగుబాయి బస్తీ, గాయత్రినగర్‌లతో పాటు మైత్రివనం ప్రధాన రహదారిని పురపాలకశాఖ కార్యదర్శి కె.ఇలంబర్తి, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, కార్పొరేటర్ సరళ, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం 4 గంటలకు పరిశీలించారు. కాలనీలు తరచూ ఎందుకు మునుగుతున్నాయని అధికారులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ట్రంక్ లైన్లు వేసీ వరదను పరిష్కరించే ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

**కుంట ఆక్రమణపై స్థానికుల ఫిర్యాదు**

గంగుబాయిబస్తీ కుంట ఆక్రమణపై ముఖ్యమంత్రికి స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో అక్కడ కుంట ఉండేదని, వరద నీరు అందులో నిలిచేదని, ఇప్పుడు ఆ ప్రాంతాన్ని మట్టితో నింపి, పార్కింగ్ కేంద్రంగా మార్చారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కుంటను అంబర్‌పేటలోని బతుకమ్మకుంట మాదిరిగా పునరుద్ధరించాలని, వరద సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కుంట అందుబాటులోకి వస్తే.. భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బుద్ధనగర్‌లో కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ ఎత్తులో ఉండటం కూడా వరద తీవ్రతకు కారణమని స్థానికులు తెలపడంతో ఆ ప్రాంతాన్ని సీఎం పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**విద్యార్థితో కలిసి నడిచిన సీఎం**

అమీర్‌పేట బుద్ధనగర్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి వీధిలో ఆడుకుంటున్న జశ్వంత్ అనే బాలుడిని పిలిచి.. అతడితో కలిసి కొద్దిదూరం నడిచారు. అతడి వివరాలు తెలుసుకోవడంతో పాటు వరద సమస్య గురించి అడిగారు. ఏడో తరగతి చదువుతున్నానని, తన ఇంట్లోకి వరద నీరు వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని అతడు చెప్పాడు. మరోసారి వరద సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం హామీ ఇచ్చారు.

# భారత రాష్ట్ర సమితి సున్నా.. మేమే ప్రత్యామ్నాయం

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పని సున్నా అయ్యిందని, తెలంగాణలో భాజపా ప్రత్యామ్నాయంగా మారుతోందని, కమలం పార్టీ 'గేట్ వే ఆఫ్ తెలంగాణ' కానుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. ఆదివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో అచ్చంపేట మాజీ శాసనసభ్యుడు గువ్వల బాలరాజు భాజపాలో చేరిన సందర్భంగా రామచందర్‌రావు ఆయనకు పార్టీ కండువా కప్పి, ప్రాథమిక సభ్యత్వం ఇచ్చారు. అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ.. ''భాజపా తెలంగాణలో సున్నా అయ్యిందని ఒకప్పుడు భారత రాష్ట్ర సమితి ఎద్దేవా చేసింది. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో కమలం 35 శాతానికి పైగా ఓట్లు సాధించి, 8 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకొంది. దాంతో భారత రాష్ట్ర సమితి పని తెలంగాణలో సున్నా అయ్యింది. ఈ మధ్య 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' అని అంటున్నారు. కానీ భాజపా త్వరలో 'గేట్ వే ఆఫ్ తెలంగాణ' కానుంది. రాహుల్‌గాంధీ నకిలీ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు నకిలీ ఓట్లు గుర్తుకురాలేదా? మహారాష్ట్ర, హరియాణాలో ఓడిపోయాక.. త్వరలో బిహార్‌లో ఓడిపోతారని తెలిశాక నకిలీ ఓట్ల ప్రచారం మొదలుపెట్టారు. రాహుల్ ఫేక్ ఇండియన్, ఆయనకు ఫేక్ ఓట్ల గురించి మాట్లాడే అధికారం లేదు. భారీ వర్షాలతో రాష్ట్రం అస్తవ్యస్తమవుతున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి పదే పదే దిల్లీకి వెళుతున్నారు'' అని విమర్శించారు. గువ్వల బాలరాజు అచ్చంపేట నుంచి రెండుసార్లు శాసనసభ్యుడిగా గెలిచారని, భాజపాను బలోపేతం చేయడానికి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్నాయని, వీటిపై భాజపా గట్టి పోరాటం చేస్తుండడం నచ్చి ఈ పార్టీలో చేరానని చెప్పారు. అనంతరం అచ్చంపేటకు చెందిన పలువురు నేతలు భాజపాలో చేరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే టాప్3లోకి పరుగులు పెడుతున్న దేశ ఆర్థికవ్యవస్థ



బెంగళూరు: ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలవాలనే లక్ష్యంవైపు భారత్ వేగంగా ప్రయాణిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అన్ని కీలక రంగాల్లో వృద్ధి సాధిస్తూ ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తిని సుదృఢం చేసుకుంటున్నామని అన్నారు. భారత్‌ది 'మృత ఆర్థికవ్యవస్థ' అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం బెంగళూరులో పర్యటించిన ఆయన.. రూ.15,610 కోట్లతో నిర్మించనున్న మెట్రో మూడోదశ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, రూ.7,160 కోట్లతో అందుబాటులోకి తీసుకొచ్చిన మెట్రో ఎల్లోలైన్ సర్వీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ... శత్రువులు సరిహద్దుల ఆవల ఎంత దూరంలో ఉన్నా తప్పించుకోలేరని ఆపరేషన్ సిందూర్‌తో రుజువైందని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే పాకిస్థాన్‌ను గంటల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టిన భారత్.. ప్రపంచానికి తన కొత్త శక్తిని పరిచయం చేసిందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ విజయంలో ఆధునిక సాంకేతికత ప్రభావాన్ని, మేకిన్ ఇండియా పాత్రను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ''గత 11 ఏళ్లలో ఆర్థికవ్యవస్థల్లో పదో స్థానం నుంచి టాప్ 5లోకి చేరుకున్నాం. టాప్3లోకి ప్రవేశించడానికి వేగంగా ముందుకెళుతున్నాం. 2014లో ఐదు నగరాల్లోనే మెట్రో సర్వీసులు ఉండేవి. ఇప్పుడు ఆ సంఖ్య 24కు చేరుకుంది. 2014కు ముందు రైల్వేలో 20 వేల కిలోమీటర్లకే విద్యుదీకరణ జరగగా కేవలం 11 ఏళ్లలో 40వేల కిలోమీటర్లకు చేర్చాం. విమానాశ్రయాల సంఖ్యను 74 నుంచి 160కి తీసుకురావడం చిన్న విషయమేమీ కాదు. ఎయిమ్స్, ఐఐటీ, ఐఐఎంల సంఖ్య మూడు రెట్లు పెరిగింది. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచలోనే అత్యధిక వినియోగదారులున్న దేశంగా అవతరించాం. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు, మొబైళ్లను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుంది' అని ప్రధాని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో ప్రయాణిస్తే వికసిత్ భారత్ లక్ష్యాలను వేగంగా చేరుకోవడానికి వీలవుతుందని ఆయన సూచించారు. అంతకుముందు కేఎస్ఆర్ బెంగళూరు రైల్వేస్టేషన్‌లో బెంగళూరుబెళగావి వందేభారత్‌ను నేరుగా, అమృత్‌సర్‌మాతా వైష్ణోదేవి కాట్రా, నాగ్‌పుర్‌పుణె వందేభారత్ రైళ్లను వర్చువల్‌గా ప్రారంభించారు. బెంగళూరు మెట్రో ఉమ్మడి ప్రాజెక్టు అయినా రాష్ట్ర వ్యయం 87.37% కాగా కేంద్రం వాటా 12.63% మాత్రమేనని, ఈ మొత్తాన్ని పెంచాలని సీఎం సిద్ధరామయ్య అన్నారు. రుణాల రూపంలో కేంద్రం ఇచ్చిన నిధులకు రాష్ట్రం చెల్లించే మొత్తం భారంగా మారుతోందని ప్రధాని సమక్షంలోనే ప్రస్తావించారు.

**సామాన్యులతో కాసేపు..!**

బెంగళూరు మెట్రోలో కొద్దిదూరం ప్రయాణించిన ప్రధాని మోదీ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు, మెట్రో మహిళా సిబ్బందితో ముచ్చటించారు. నమ్మ మెట్రో పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని మార్గాల్లో మెట్రోను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు ప్రధానిని కోరారు. పైలట్ రహిత మెట్రో సంచారం గురించి బీఎంఆర్‌సీఎల్ అధికారులు వివరించారు. ఆర్‌వీ రోడ్డు మెట్రో ప్రాంగణం సౌరశక్తి ఆధారితమని తెలుసుకుని ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

# భారత రాష్ట్ర సమితి సున్నా.. మేమే ప్రత్యామ్నాయం

(మొదటిపేజీ తరువాయి)

ఎద్దేవా చేసింది. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో కమలం 35 శాతానికి పైగా ఓట్లు సాధించి, 8 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకొంది. దాంతో భారత రాష్ట్ర సమితి పని తెలంగాణలో సున్నా అయ్యింది. ఈ మధ్య 'గేట్ వే ఆఫ్ హైదరాబాద్' అని అంటున్నారు. కానీ భాజపా త్వరలో 'గేట్ వే ఆఫ్ తెలంగాణ' కానుంది. రాహుల్‌గాంధీ నకిలీ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు నకిలీ ఓట్లు గుర్తుకురాలేదా? మహారాష్ట్ర, హరియాణాలో ఓడిపోయాక.. త్వరలో బిహార్‌లో ఓడిపోతారని తెలిశాక నకిలీ ఓట్ల ప్రచారం మొదలుపెట్టారు. రాహుల్ ఫేక్ ఇండియన్, ఆయనకు ఫేక్ ఓట్ల గురించి మాట్లాడే అధికారం లేదు. భారీ వర్షాలతో రాష్ట్రం అస్తవ్యస్తమవుతున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి పదే పదే దిల్లీకి వెళుతున్నారు'' అని విమర్శించారు. గువ్వల బాలరాజు అచ్చంపేట నుంచి రెండుసార్లు శాసనసభ్యుడిగా గెలిచారని, భాజపాను బలోపేతం చేయడానికి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితిలు తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్నాయని, వీటిపై భాజపా గట్టి పోరాటం చేస్తుండడం నచ్చి ఈ పార్టీలో చేరానని చెప్పారు. అనంతరం అచ్చంపేటకు చెందిన పలువురు నేతలు భాజపాలో చేరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్‌రావు, భాజపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చవకైన ఔషధం పొందడం ఒక విలాసం కాదు, అది మౌలిక హక్కు

*** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదే వర్మ**

మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : చవకైన ఔషధం పొందడం ఒక విలాసం కాదు, అది మౌలిక హక్కు అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదే వర్మ స్పష్టం చేశారు. ఆదివారం ఉప్పల్, హైదరాబాద్‌లో పీఎంబీఐ-లార్వెన్ జనఔషధి డిస్ట్రిబ్యూషన్ అండ్ మార్కెటింగ్ గిడ్డంగి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరునికి చవక, అందుబాటులో ఉండే, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జన ఔషధీ కేంద్రాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ఖరీదైన చికిత్స భారాన్ని తగ్గించి చౌకగా ప్రతి పౌరునికి అందుబాటులో ఉండే విధంగా విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం విప్లవాత్మక కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదే వర్మ కొనియాడారు. ప్రధాన్ మంత్రి భారతీయ జనఔషధి పరియోజన అనేది ప్రజల ఆరోగ్య అవసరాలు , ఖరీదైన బ్రాండెడ్ ఔషధాల మధ్య ఉండే అంతరాన్ని తగ్గించే విప్లవాత్మక కార్యక్రమం అని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జనఔషధి కేంద్రాల ద్వారా, లక్షలాది కుటుంబాలు ఖరీదైన చికిత్స భారాన్ని దాటవేసి, ఆరోగ్య ఖర్చుల్లో వేల కోట్లు ఆదా చేసుకోగలుగుతాయని గవర్నర్ తెలిపారు. మహాత్మా గాంధీ మాటల్లో చెప్పాలంటే, "బంగారం వెండి ముక్కల కంటే ఆరోగ్యం నిజమైన సంపద అని గవర్నర్ తెలిపారు. ఉప్పల్ గిడ్డంగి, తెలంగాణ జనఔషధి సరఫరా శ్రేణి యొక్క వెన్నెముకగా నిలుస్తుందన్నారు. ఇది చవకైన మందులు, శస్త్రచికిత్సా పరికరాలను మన రాష్ట్రంలోని దూర ప్రాంతాలకూ వేగంగా, సమర్థవంతంగా చేరేలా చేస్తుందన్నారు. సుమారు 3,000 అవసరమైన ఔషధాలు , శస్త్ర చికిత్సా వస్తువులను నిల్వ చేసే సామర్థ్యంతో, ఈ సదుపాయం మన ప్రజలకు నిజమైన ప్రాణాధారంగా మారుతుందన్నారు. లార్వెన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ — ముఖ్యంగా వరుణ్ విహార్ మడుపడుగ, రాము మడుపడుగ వారు ఈ మహోన్నత బాధ్యతను స్వీకరించినందుకు అభినందించారు. వారి నాయకత్వం, సామాజిక బాధ్యత కలిగిన వ్యాపారవేత్తలు దేశ సంక్షేమ కార్యక్రమాలను ఎలా బలపరచగలరో చూపిస్తుందన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ మాటల్లో, "మనసు అభివృద్ధి మనుష్య జీవితపు పరమ లక్ష్యం కావాలి." కానీ మంచి ఆరోగ్యం లేకుండా మనసు వికసించదని సూచించారు.ఈ ప్రాజెక్ట్ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ,నిబద్ధత కలిగిన ప్రైవేట్ భాగస్వాములు కలిసి పనిచేస్తే ఎంతటి ఫలితాలు సాధించవచ్చో చూపిస్తుందన్నారు. ఇది ఉద్యోగాలను సృష్టిస్తుంది, చిన్న వ్యాపారవేత్తలకు అవకాశాలు ఇస్తుంది, జనరిక్ ఔషధాల నాణ్యతపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందన్నారు.. డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, "ఆరోగ్యవంతమైన పౌరులపై ఆరోగ్యవంతమైన దేశం నిర్మితమవుతుందన్నారు. అలాగే చవకైన గుండె శస్త్రచికిత్సా సేవలకు మార్గదర్శకుడైన డా. దేవి శెట్టి మాటల్లో, "పరిష్కారం చవకగా లేకపోతే, అది పరిష్కారం కాదని పేర్కొన్నారు.ఒక సమాజం విలువ దాని బలహీనులను ఎలా కాపాడుతుందో దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఆరోగ్యాన్ని అందుబాటులోకి తేవడం ద్వారా, మనం మరింత బలమైన, సమానత్వం కలిగిన భారతదేశాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ మైలురాయిని సాధించినందుకు పీఎంబీఐ, భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం, లార్వెన్ గ్రూప్, ఆరోగ్య సిబ్బంది , వాలంటీర్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం నుండి ప్రేరణ పొంది, ఆదాయం ఎంతైనా సరే— ప్రతి భారతీయుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు హక్కుగా లభించే భవిష్యత్తును నిర్మించడానికి మనమందరం కట్టుబడిగా పని చేద్దామన్నారు. ఈ కార్యక్రమానికి మహత్తర విజయం, దీర్ఘకాల ప్రభావం కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ వ్యాధితో 12 ఏళ్ల బాలిక మృతి...

*** జోగిపేటలో విషాధం...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. జోగిపేట కు చెందిన కుమ్మరి యశస్విని (12) డెంగ్యూ వ్యాధితో మృతి చెందినది. జోగిపేట పట్టణానికి చెందిన టెలికం శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగి అయిన భాస్కర్, మధుమతిల కూతురు యశస్వినికి 6 రోజుల క్రితం జ్వరం రాగా మూడు రోజుల పాటు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్సలు చేయించారు. జ్వరం తగ్గక పోవడంతో సంగారెడ్డి లోని జిల్లా కేంద్రం ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న ఆ చిన్నారి పరిస్థితి విషమిస్తుండడంతో హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సలు పొందుతూ ఆదివారం ఉదయం 4 గంటల ప్రాంతంలో మృతి చెందింది. ఇంటి చుట్టూ పరిసరాలలో గడ్డి శుభ్రం పెరగడంతో అపరిశుభ్రంగా మారి దోమల పెరిగి పోయాయని భాదితులు ఆరోపిస్తున్నారు.బాలిక స్థానిక జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుకొంటోంది. చిన్నారి మృతితో స్థానికంగా విషాధఛ్చాయలు అలుముకున్నాయి.

## జానపద అకాడమీని ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలి..



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం కొత్తగూడెంలోని ప్రకృతి ఆశ్రమంలో జిల్లా అద్యక్షుడు గద్దర్ బాషా అద్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ తెలంగాణ ర్యాంలో లక్షలమంది జానపద కళాకారులు పున్నారని తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రసాదన కోసం జానపద కళాకారులు పాటలు, ఆలులలో ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జానపద అకాడమీని ఏర్పాటు చేసి కనుమరుగవుతున్న జానపద రంగాన్ని బతికించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆగష్టు 2పిన ప్రపంచ జానపద దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుటకు ప్రతుత్వం నిధులు ఏర్పాటు చేయాలన్నారు. కళాకారులకు ప్రతి నెలలో పదిరోజులు కళాజాత 'నిర్వహించి ఉపాధి మార్గం చూపెట్టాలని పేర్కొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలోని రవీంద్రభారతిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మధు యాస్కి గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా సాహసోపేతమైన ప్రతిఘటనకు పేరుగాంచారన్నారు. సామాజిక సామరస్యం సమానత్వం పట్ల తన అంచెలమైన నిబద్ధతతో తరతరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అనంతరం పలువురిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చిట్టి బొమ్మ కిషోర్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేశం గౌడ్, బొమ్మగాని శంకర్ గౌడ్, యార్లగండ శ్రీనివాస్ గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందిస్తుంది

*** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు**




శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : క్రీడల ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందించడమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కూకట్‌పల్లి జయానగర్ ఎఎంవై స్పోర్ట్స్ అరేనాలో "ఎన్విఆర్ బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ ఫెస్ట్"ను వివేకానంద నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు డా. ఎన్. వంశి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో స్థానిక యువతతో పాటు పలువురు క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజం అని వాటిని వ్యక్తిగతంగా తీసుకోవద్దని గెలిచిన వారినీ అభినందించాలి,ఓడిన వారిని గౌరవించాలని తెలిపారు. యువత క్రీడలలో చురుకుగా పాల్గొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు దేశానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ గౌడ్, గోపాల్ రావు,వేణు, రేపన్ రాజు,కృష్ణ , తదితరులు క్రీడాభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదవర్గాలకు ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

*** మారుమూలపల్లెలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువచేయాలి**

*** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఏజెన్సీ గ్రామాలకు కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు, పేదవర్గాలకు వైద్యాన్ని అందించేందుకు ముందుకురావడం అభినందనీయమని, ఆర్థిక స్తోమత లేని ప్రతి ఒక్కరు వివిధ సంస్థలు ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం వారు పట్టణంలోని కెసిఓఏ క్లబ్బులో ఆదివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందక, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించే స్తోమత లేక అనారోగ్యంతో తమ జీవితాలను గడుపుతున్నారని, కొందరు ప్రాణాలు వదులుతున్నారని, ఈ పరిస్థితిలో కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు, వైద్యులు మానవీయకోణంలో పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. వైద్యాన్ని వ్యాపారకోణంలో మలుచుకునే విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. కేర్ ఆస్పత్రుల యాజమాన్యం ఆ దిశగా అడుగులువేయడం అభినందనీయమని, ఈసిజి, టూడీ ఏకో, జిఆర్బిఎస్, లిపిడ్ ప్రొఫైల్ తదితర విలువైన సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, భవిషత్తులో మరిన్ని సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, శిభిరం కోఆర్డినేటర్ డాక్టర్ వి సూర్యప్రకాశరావు, స్థానిక వైద్యులు నాగరాజు, బిఎస్ఎన్ఎల్ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షుడు షేక్ గద్దర్ బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి జానకిరామ్, కోశాధికారి షేక్ ఖాసిం, ప్రచార కార్యదర్శి కనకం కొమరయ్య, ఉపాధ్యక్షులు దాసరి వీరమోహన్, ప్రసన్న, తేలోతు కృష్ణ, విజయ్, లక్ష్మి, తిరుపతయ్య, జ్యోతి, మూర్తుజా తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ధోఖా ఇచ్చిన దగాకోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!

*** మల్లాపురం బిఆర్ఎస్ పార్టీ పక్షాన హెచ్చరిక**

యాదగిరిగుట్ట , ప్రజాస్ఫూర్తి : మల్లాపురం గ్రామ బిఆర్ఎస్ పక్షాన ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రాఖీ పౌర్ణమి నుంచైనా మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేది ఉందా లేక ఎప్పటిలాగే మాయమాటలతో మభ్యపెట్టుడేనా..? ఓట్లేసి గెలిపించిన ఆడబిడ్డలకు నువ్వు అమలు చేస్తనన్న హామీలన్నీ అటకెక్కినట్లేనా ? వృద్ధులకు ఇస్తానన్న రూ.4000 పెన్షన్ పెంపు ఎప్పుడు ? నవ వధువుకు ఇస్తానన్న రూ.లక్ష, తులం బంగారం ఇచ్చేదెప్పుడు ? మహిళలకు ప్రతి నెల ఇస్తానన్న రూ.2500కు మోక్షమెప్పుడు ? విద్యార్థినులకు ఇస్తానన్న ఫ్రీ స్కూటీ సంగతేంటి..? ఆడబిడ్డలను గోసపెట్టుడు పక్కన పెట్టి ఈ రాఖీ పండగ నుంచైనా అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మీద దృష్టి పెట్టు అని



మల్లాపురం బిఆర్ఎస్ పార్టీ పక్షాన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గౌడ శ్రీశైలం, ఒగ్గు బిక్షపతి , కారింగుల కిష్టయ్య, చల్లూరి స్వామి కర్రె చంద్రశేఖర్, మోటె రమేష్, గోపి ఎల్లయ్య, శిఖ నర్సింలు, పుచ్చుల నర్సింలు, ఒగ్గు మల్లేష్, మోటే శేఖర్, ఇండ్ల ప్రసాద్, దుద్దురు సిద్ధులు,MD ఇమామ్ ,పిట్టల రాజు, గోపి వంశీ ,ఓరుగంటి శ్రీధర్ చారి, గోపి రాజేష్, గుజ్జ కనకరాజు గోపి ప్రవీణ్ పరుశురాం, శిఖ శ్రీనివాస్, దుద్దురు శ్రీశైలం, బరిరే రాజు కర్రె లింగస్వామి దాసరి మల్లేష్ గవ్వల నవీన్ బరిగే విజయ్ గౌడ కరుణాకర్ కర్రె చింటూ తదితరులు పాల్గొన్నారు

## పాండు బస్తీలో వైభవంగా అమ్మవారి బోనాలు



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని పాండు బస్తీలో ఆదివారం పోచమ్మ అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జే.కె. శేఖర్ యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపతో బస్తిలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతోటి ఆరోగ్యంగా ఉండాలన్నారు. వారు కోరుకున్నది కొంగుబంగారం కావాలని, వారి జీవితాల్లో అమ్మవారు అన్ని ఇవ్వాలన్నారు. రానున్న స్థానిక ఎలక్షన్లో అత్యధిక స్థానంలో గెలవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, బస్తీ వ్యవస్థాపకులు పాండు, బిజెపి నాయకులు విగ్నేష్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక తండ్రి ఆత్మహత్య

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన గుడా బాలేశ్వర్ రెడ్డి (53) కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు. బాలేశ్వర్ రెడ్డి కుమారుడు సంకీర్త్ గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్‌తో చనిపోయాడని, అప్పటి నుంచి బాలేశ్వర్ రెడ్డి తన కొడుకు మరణించడంతో బాధ పడుతుండేవాడని తెలిపారు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురయ్యాడని, కొడుకు మరణించడంతో మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుని భార్య గుడ మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని సిపిఎం డిమాండ్



ప్రజా స్ఫూర్తి ,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి కేంద్రానికి పంపిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీజేపీ ఎంపీలు, పార్లమెంట్‌లో మాత్రం వ్యతిరేకించడం న్యాయమా అని ప్రశ్నించారు. ముస్లింలను కారణంగా చూపించి బీసీ రిజర్వేషన్లకు అడ్డుకట్ట వేయడం బీజేపీ మైనారిటీల పట్ల వైఖరిని స్పష్టంగా చూపుతుందని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు అన్ని రాజకీయ పార్టీలు, సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరాన్ని సూచించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ సమస్య కాంగ్రెస్-బీజేపీ రాజకీయ పోరాటం కాకుండా అఖిలపక్ష పోరాటంగా మారాలని అభిప్రాయపడ్డారు. బీజేపీ అధికార రాష్ట్రాల్లో కూడా ముస్లింలకు కుల, ఆర్థిక స్థితి ఆధారంగా రిజర్వేషన్లు ఉన్నాయని, తెలంగాణలో మాత్రం ముస్లిం జనాభా సాకుతో రిజర్వేషన్లు అడ్డుకోవడం వంకరపాటుగా ఉందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమానికి బహుజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ తాండ్ర వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు, సిపిఎం జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమానికి శ్రీకారం

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : ప్రభుత్వం సెర్ప్ ద్వారా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశం తో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. సంఘాలలో లేని మహిళలను కొత్త సంఘాల్లో చేర్చడం,ఒకవేళ తక్కువ సభ్యులు ఉన్నట్లయితే వేరే సంఘాలలో వారిని చేర్పించడం నిర్వహించారు. వృద్ధాప్య సంఘాలను (60 సంవత్సరాల పై బడిన వారిని )ఏర్పాటు చేయడం, వికలాంగుల సంఘాలను (260 సంవత్సరాల వారిని )ఏర్పాటు చేయడం, కిశోర బాలికల సంఘాలను (1518సంవత్సరాలు ) వీటికి సంబంధించిన వివరములు ఈ రోజు నుండి 11వ తేదీ సోమవారం రోజున జిల్లాస్థాయిలో ఏపి యం లకు, సీసీలకు, మండల సమాఖ్య ఓబీలకు వీటి మీద శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు.12వ, తేదీ రోజున మండల సమాఖ్యలో వివోఏలకు, వివో ఓబి లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని రాజపేట ఏపిఎం మురారి తెలిపారు.అలాగే 13, 14వ తేదీలలో గ్రామాలలో అన్ని వివోలలో ఎస్ఐజి లీడర్లకు, విలేజ్ లెవల్ లో ఉన్న బుక్ కీపర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని, 15వ, తేదీ నుండి 21వ తేదీ వరకు సంఘాలలో లేని వారిని సంఘాలు ఏర్పాటు చేయాలని, అందులో మహిళా సంఘాలు వృద్ధాప్య సంఘాలు వికలాంగుల సంఘాలు కిశోర బాలికల సంఘాలు అన్నింటిని కొత్తగా బ్యాంకు నందు ఏర్పాటు చేయాలని చెప్పారు. వీటన్నింటిని ఆగస్ట్ 30వ, తేదీ లోపల అన్నింటిని కూడా సెర్ప్ లో లాగిన్ లో ప్రొఫైల్ ఎంట్రీ ఆన్లైన్ అయ్యే విధంగా చూడాలన్నారు. సిద్ధం చేసిన అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజు రివాల్వింగ్ ఫండ్ సిఐఎఫ్ మొదలైనవి ఎలిజిబులిటీ ఉన్నవారిగా ప్రతి ఒక్కరికి ఇప్పించే విధంగా ఇస్తామని ఏపీఎం మురారి తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

**- ద్విచక్ర వాహనదారుడు మృతి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కొప్పు నరేష్ (27) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆగున్న లారీని ఢీకొని మృతి చెందాడు. ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొప్పు నరేష్ తన ద్విచక్ర వాహనంకు పెట్రోల్ కోసం ముస్తాబాద్ వెళ్లి తిరిగి ఇంటి వస్తుండగా, 9.30గంటలకు ముస్తాబాద్‌లోని హనుమాన్ టెంపుల్ వద్ద బోర్‌వెల్ లారీ డ్రైవర్ ఎలాంటి ఇండికేటర్స్ లేకుండా, సూచికలు వేయకుండా రోడ్డు మీద పార్కింగ్ చేయగా, రాత్రి సమయం కావడంతో లారీ ఏర్పడగా కొప్పు నరేష్ తన బైక్‌తో లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. దీంతో నరేష్‌కు తలకు, కడుపులో గాయాలు అయ్యి మృతి చెందాడు. మృతుని మరణంకు లారీ రోడ్డు మీద ఎలాంటి సూచికలు లేకుండా పార్కింగ్ చేసిన బంధనకల్‌కు చెందిన నరేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, మృతుని తండ్రి రవి ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

## పల్లె సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంగిడి మహేందర్ రెడ్డి



రాజపేట, ప్రజా స్ఫూర్తి : రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లె సంతోష్ గౌడ్ కేక్ కట్ చేయగా మహేందర్ గౌడ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. గౌడ్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శాలువాలతో సత్కరించారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ : ఏ డి ఏ శాంతి నిర్మల

రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రైతు బీమా పథకానికి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు యాదగిరిగుట్ట డివిజన్ ఏడిఏ శాంతినిర్మాల తెలిపారు. ఆదివారం ఆమె రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఏఈఓ లతో కలిసి విలేకరులకు వివరాలు తెలిపారు. 5 జూన్ 2025 నాటికి పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి అర్హులని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు దరఖాస్తు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను జతచేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసులోపు రైతులు అర్హులని, 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 లోపు పుట్టిన రైతులై ఉండాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ నెల 13వ, తేదీలోగా స్వయంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల వ్యవసాయాధికారిని పద్మజ ఏఈఓ లు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తీర్మానం

*** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పత్తి కోలుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు ఎంకటయ్య అధ్యక్షతన ఆదివారం తీర్మానం చేశారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ పాలకవర్గ సమావేశం మార్కెట్ కార్యాలయంలో నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన మార్కెట్ యార్డ్ అబివృద్ధిలో బాగంగా మార్కెట్ యార్డ్ బయటి బాగంలోని కమర్షియల్ షాప్స్ మరల రీటెండర్ వేసి మార్కెట్ ఆదాయం ను పెంచాలని, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో ధాన్యపు కొనుగోలు కేంద్రం మరియు పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలని ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. అనంతరం రైతులకు ఉపయోగార్థం చౌటుప్పల్ మార్కెట్ వచ్చినటు వంటి తార్పాలిన్లు, ధాన్యమును ఆరపెట్టు యంత్రమును పరిశిలించారు. మార్కెట్ యార్డ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మేన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మేన్ రఘుమారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బోయ వెంకటేష్, కరంటోతు శంకర్ నాయక్, ఢిల్లీ చంద్రకళ, మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్ముల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మర్రి రాజి రెడ్డి, సుర్వి వెంకటేష్ గౌడ్, దాచేపల్లి విజయ్ కుమార్, గజ్జెల కృష్ణ మూర్తి, మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## జాడి మంజులను పరామర్శించిన తెలంగాణ జానపద కళాకారుల సంఘం

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విద్యార్థి మరియు మహిళా నాయకురాలు జాడి మంజుల గుండె, లివర్ సంబంధిత వ్యాధితో కొంతకాలంగా బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని మహావీర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంజుల అనారోగ్య పరిస్థితి తెలిసి చలించిన తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ఆమె స్వగృహానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల తెలంగాణ ఉద్యమకారులంతా మంజులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి సహకారం అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.పమ్మిరవి మాట్లాడుతూ, "మా తెలంగాణ జానపద కళాకారుల సంఘం తరపున మంజుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తాం. ప్రజా సంఘాల నాయకులు, మహిళా, యువజన నాయకులు మానవత్వంతో స్పందించి తమకు తోచినంత సాయం చేయాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు పాల్వంచ గద్దర్ భాష, కనకం కొమరయ్య పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



జిన్నారం, ప్రజాస్ఫూర్తి 10 : గ్రామీణ ప్రాంతాల్లో నూతన దేవాలయల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ.. ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం మంత్రికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ శ్రీను

*** ఆటోలో మరిచిపోయిన బ్యాగును తిరిగి అప్పగింత**




కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆటోలో మరిచిపోయిన బ్యాగును తిరిగి అప్పగించిన ఆటో డ్రైవర్ నిజాయితిని చాటుకున్నారు. ఆదివారం జగద్గిరిగుట్ట లెనిన్ నగర్ కి చెందిన లావణ్య , రామకృష్ణ ప్రియ అనే ఇద్దరు అక్క చెల్లెలు షాపింగ్ నిమిత్తం లెనిన్ నగర్ నందు రాపిడో ఆటో బుక్ చేసుకుని కెపిహెచ్బీ రోడ్ నెంబర్ వన్ లో దిగి పోయారు. అట్టి ఆటోలు వారు వారి బ్యాగును మరిచిపోయారు. అట్టి విషయాన్ని కేపీహెచ్బీ పోలీసులకు తెలియజేయగా కెపిహెచ్బీ పోలీస్ వారు వెంటనే స్పందించి డ్రైవర్ తో మాట్లాడి పిలిపించి అట్టి వారు ఆటోలు మరిచిపోయిన బ్యాగులో ఒక లక్ష ఇరవై వేల రూపాయలు ఉన్నాయని ఆటో డ్రైవర్ కు తెలిపి పోలీస్ స్టేషన్కు పిలిపించి అట్టి బ్యాగును , లక్ష ఇరవై వేల రూపాయలను బాధితులకు కేపిహెచ్బీ పోలీసులు అందజేశారు. ఇట్టి బ్యాగును ట్రేస్ చేయడంలో వెంటనే స్పందించిన ఎస్ ఐ లింగం, పీసీ అనిల్ ని సీఐ రాజశేఖర్ రెడ్డి అభినందించారు. అలాగే వెంటనే స్పందించి డబ్బులు, బ్యాగ్ ఇప్పించినందుకు అక్క చెల్లెళ్ళు కేపీహెచ్బీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నవోదయ'లో ఆరో తరగతి ప్రవేశాలు.. దరఖాస్తులకు ఇంకా మూడ్రోజులే గడువు!

జవహర్ నవోదయ విద్యాలయాల్లో 202627 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును ఇటీవల పొడిగించిన విషయం తెలిసిందే. అయితే, ఈ గడువు మరో మూడు రోజుల్లో ముగియనుంది. అందువల్ల అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోండి. జూన్ 1న నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వగా.. జులై 29వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు. అయితే, ఆ గడువు ఇటీవల ముగియడంతో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 13వరకు పొడిగించారు. దేశ వ్యాప్తంగా 654 జేఎన్‌వీల్లో 6వ తరగతిలో సీట్ల భర్తీకి రెండు విడతల్లో ఎంపిక పరీక్ష నిర్వహించనున్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో 2025 డిసెంబర్ 13 (శనివారం)న; జమ్మూకశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏప్రిల్ 11న JNV ప్రవేశ పరీక్ష జరగనుంది. ఆసక్తి కలిగిన, అర్హులైన విద్యార్థులు జూలై 29 వరకు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఎంపిక ప్రక్రియ ఇలా!**

జేఎన్‌వీలో సీటు సాధిస్తే.. విద్యార్థులు ఆరో తరగతి నుంచి నుంచి ప్లస్ టు వరకూ నిశ్చింతగా చదువుకునే సువర్ణావకాశం దక్కుతుంది. ఇక్కడ చదువుతోపాటు ఆటపాటలకు, సమగ్ర వికాసానికీ ప్రాధాన్యమిస్తారు. దేశవ్యాప్తంగా 654 నవోదయ విద్యాలయాలు ఉండగా.. ఏపీలో 15, తెలంగాణలో 9 చొప్పున ఉన్నాయి. ఒక్కో నవోదయ విద్యాలయంలో గరిష్ఠంగా 80 మంది విద్యార్థులకు ఆరో తరగతిలో ప్రవేశం లభిస్తుంది. అభ్యర్థులు ప్రవేశం కోరే జిల్లాలోనే ప్రస్తుత విద్యా సంవత్సరంలో చదువుతున్నవారై ఉండాలి. విద్యార్థులు ఒకసారి మాత్రమే ఈ పరీక్ష రాయడానికి అర్హులు. 75 శాతం సీట్లను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేటాయించగా.. మిగతా 25 శాతం సీట్లకు ఎవరైనా పోటీ పడొచ్చు. గ్రామీణ కోటాలో సీటు ఆశించే విద్యార్థులు 3,4,5 తరగతులను పూర్తిగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో లేదా గుర్తింపు పొందిన ఇతర పాఠశాలల్లో చదవాలి. మొత్తం సీట్లలో మూడో వంతు బాలికలకు కేటాయించారు. ఎస్సీలకు 15, ఎస్టీలకు 7.5, ఓబీసీలకు 27 శాతం, దివ్యాంగులకు కొన్ని సీట్లు ఉన్నాయి. బాలబాలికలకు విడిగా వసతి కల్పిస్తారు.

**పరీక్ష ఎలా ఉంటుంది?**



ఈ పరీక్షలో ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి. విద్యార్థి తెలుగు, హిందీ, ఇంగ్లిష్.. ఇలా కోరుకున్న మాధ్యమంలో పరీక్ష రాసే వీలుంటుంది. మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. మూడు సెక్షన్ల నుంచి మొత్తం 80 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు అడుగుతారు. వీటిని 2 గంటల్లో పూర్తిచేయాలి. ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కులు. నెగెటివ్ మార్కుల్లేవు. సమాధానం గుర్తించడానికి బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్ను ఉపయోగించి, ఓఎంఆర్ పత్రంలో సరైన ఆప్షన్ సూచించే గడిని దిద్దాలి. ఇక్కడ సీటు పొంది చదివినవారికి ఐఐటీ జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ రాణించేలా శిక్షణ అందిస్తారు.

## అపరిశుభ్రమైన సీటు.. ఇండిగోకు రూ.1.5 లక్షల జరిమానా




ఓ ప్రయాణికురాలికి అపరిశుభ్రమైన, అసౌకర్యవంతమైన సీటును కేటాయించి నందుకుగాను ఇండిగో ఎయిర్ లైన్స్‌కు దిల్లీ వినియోగదారుల ఫోరం రూ.1.5 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని సదరు ప్రయాణికురాలికి చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఈ ఏడాది జనవరి 5న తాను ప్రయాణించిన బాకు న్యూదిల్లీ ఇండిగో విమానంలో తనకు అపరిశుభ్రమైన సీటు కేటాయించినట్లు పింకీ అనే మహిళ దిల్లీలోని వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. దీని వల్ల తాను శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడినట్లు తెలిపారు. ఫిర్యాదుపై విచారణ జరిపిన కమిషన్ ప్రయాణికురాలు ఎదుర్కొన్న అసౌకర్యం, మానసిక వేదనకు పరిహారం చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి ఆమె ఖర్చు చేసిన రూ.25,000 కూడా చెల్లించాలని పేర్కొంది. అయితే.. ఈ ఆదేశాలను ఇండిగో వ్యతిరేకించింది. ప్రయాణికురాలికి కేటాయించిన సీటు సరిగ్గా లేకపోడంతో ఆమె అభ్యర్థన మేరకు తాము వేరే సీటు కేటాయించినట్లు తెలిపింది. అనంతరం ఆమె సౌకర్యవంతంగా తన ప్రయాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొంది.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశపెట్టాలి: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఉప్పల్‌లో 'భారతీయ జనౌషధ పరియోజన' పథకం ద్వారా ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో లోర్వెన్ ఫార్మా అండ్ సర్జికల్స్ సంస్థ ఏర్పాటు చేసిన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో ఆయుష్మాన్ భారత్ విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా ఆయుష్మాన్ భారత్‌ను తెలంగాణలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని జనౌషధ కేంద్రాలకు మెడికల్ డిపోగా ఉప్పల్‌లో ప్రధాన మంత్రి భారతీయ జనౌషధ పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కమ్ డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్‌ను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మోదీ ప్రభుత్వం 70సంవత్సరాలు



నిండిన వృద్ధులకు.. ఆస్తితో, పెన్షన్‌తో సంబంధం లేకుండా రూ. ఐదు లక్షల వరకు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఏ నగరంలోనైనా కోరుకున్న హాస్పిటల్‌లో వైద్యం చేయించుకునే విధంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశ పెట్టిందని కిషన్‌రెడ్డి చెప్పారు. మార్కెట్‌లో ఉన్న మెడిసిన్ ధరలతో పోల్చితే.. జనౌషధ కేంద్రాలలో 50 శాతం నుంచి 90 శాతం వరకు తక్కువ ధర ఉంటుందన్నారు.

## ఆదిలాబాద్..
## ఐటీ టవర్ పురోగతిపై కేటీఆర్ హర్షం

హైదరాబాద్: ఆదిలాబాద్ ఐటీ టవర్ పురోగతిపై మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ద్వితీయశ్రేణి పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించి.. నల్గొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, సిద్దిపేటలో ఐటీ హబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఐటీ టవర్ల జాబితాలో చేరిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. స్థానికంగా ఐటీ ఉద్యోగాలు అందుబాటులోకి తెచ్చి యువతకు ఉపాధి కల్పించేందుకు ఆదిలాబాద్‌కు మంజూరైన ఐటీ టవర్ నిర్మాణం పూర్తి కావొస్తున్న సంగతి తెలిసిందే. రెండుమూడు నెలల్లో భవనం



పూర్తయ్యేలా పనులు కొనసాగుతున్నాయి.

## మధిర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడాన్ని అదృష్టంగా భావిస్తున్నా

*** భట్టి విక్రమార్క**

వంగవీడు: కొన్ని దశాబ్దాలుగా మధిర ప్రాంత ప్రజలు సాగునీటి కోసం ఎన్నో కష్టాలు పడ్డారని, పాలకులను వేడుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని వంగవీడులో రూ.630.30 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు.



అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో భట్టి మాట్లాడారు. "పదేళ్లు భారత రాష్ట్ర సమితి నీటి ప్రాజెక్టుల గురించి పట్టించుకోలేదు. జవహర్ ప్రాజెక్టు కోసం చాలా ఏళ్లుగా మాట్లాడుతూనే ఉన్నా. అసెంబ్లీలో గళమెత్తినా గత ప్రభుత్వం దాని గురించి ఆలోచన చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరా. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని అనుమతులు ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు. ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వడాన్ని అదృష్టంగా భావిస్తున్నా"అని చెప్పారు.



## పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండా మురళి

హైదరాబాద్: కాంగ్రెస్ నేత కొండా మురళి పీసీసీ క్రమశిక్షణా కమిటీ ముందు హాజరయ్యారు. ఇప్పటికే ఒకసారి హాజరై వివరణ ఇచ్చారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను గతంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. ఈక్రమంలో ఆయన కమిటీ ముందు ఆదివారం మరోసారి హాజరయ్యారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే తమ రక్తంలో ఉందన్నారు. పార్టీ ఏ ఆదేశమిచ్చినా తప్పక పాటిస్తామని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తమ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. క్రమశిక్షణ కమిటీ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చినట్లు కొండా మురళి వివరించారు.

*** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం మా దృష్టికి రాలేదు: మల్లు రవి**

క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడుతూ.. వరంగల్ నేతల మధ్య విభేదాలు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంశంపై చర్చించామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం తమ దృష్టికి రాలేదన్నారు. కొండా మురళి లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేలు కూడా లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చారని వివరించారు.



## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును కట్టి తీరుతాం: మంత్రి ఉత్తమ్

ఏటూరునాగారం: రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా దేవాదుల పంపుహౌస్ పరిశీలించి.. పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి దేవాదుల అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని చెప్పారు. దీని ద్వారా దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు భూసేకరణ కోసం రూ.67 కోట్లు అవసరమవుతుందని చెప్పారు. పెండింగ్ బిల్లులు కూడా త్వరగా మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంపు ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి సిద్ధమన్నారు. భూసేకరణపై జిల్లాల కలెక్టర్లు త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. "కాళేశ్వరం కమిషన్ నివేదిక చూసి నిర్ఘాంతపోయాం. గత పాలకుల అవినీతి, అసమర్థత వల్లే కూలిపోయిందని కమిషన్ చెప్పింది. కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయాంలోనే. కాళేశ్వరం నివేదికపై ఎలాంటి రాజకీయాలు లేవు. నీటిని 3 బ్యారేజీల్లో నిల్వ ఉంచొద్దని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టంగా చెప్పింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును కట్టి తీరుతాం"అని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.





## భాజపాలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

హైదరాబాద్: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భాజపాలో చేరారు. ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు రామచందర్‌రావు భాజపా కండువా కప్పి బాలరాజును పార్టీలోకి ఆహ్వానించారు. భాజపా పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాలరాజు పార్టీలోకి రావడం హర్షణీయమన్నారు. తెలంగాణలో భాజపా బలోపేతానికి ఆయన సేవలు వినియోగించుకుంటామన్నారు. ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పలువురు సీనియర్ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు కరప్షన్ గనిగా సింగరేణి: ఎమ్మెల్సీ కవిత

'అన్ని పార్టీల్లోనూ ఏదో ఒక వివాదం నడుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి ఏదైనా మాట్లాడితే.. అరగంటలోనే రాజగోపాల్‌రెడ్డి ఖండిస్తారు. బండి సంజయ్‌కి డైరెక్ట్‌గా ఈటల వార్నింగ్ ఇస్తారు. అన్ని పార్టీల్లో ఏదో ఒకటి జరుగుతూనే ఉంది. బీఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ కవిత మధ్య కీలక చర్చలు జరిగాయి. తెలంగాణ జాగృతి అనుబంధ సంస్థ అయిన సింగరేణి జాగృతి, హెచ్ఎంఎస్ సంఘం కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. స్కామ్‌లతో సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కరప్షన్ గనిగా మారిందని.. ఉద్యోగ నియామకాలతో సహా అన్నింట్లోనూ కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడుతున్నదని కవిత ఆరోపించారు. జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ అంచనా వ్యయాలను రాత్రికి రాత్రే అమాంతం పెంచారని అన్నారు. సింగరేణిని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో కేసీఆర్ సింగరేణిలో రాజకీయ అవినీతిని అంతం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ అవినీతి పెరిగిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ కేంద్ర విజిలెన్స్, సీబీఐ పరిధిలోకి వచ్చే విధంగా సంస్థ మారాలని అభిప్రాయపడ్డారు. కార్మికులకు భరోసా ఇవ్వడానికి త్వరలో సింగరేణి యాత్ర చేపడుతామని ప్రకటించారు. ప్రశ్నిస్తే ఉద్యోగాలను తీసేసే దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడ్డాయని, దానికి అడ్డుకట్టవేస్తామని తేల్చిచెప్పారు. సింగరేణి ప్రాంతం మినీ ఇండియాగా మారిందని తెలిపారు. సింగరేణిలో అండర్ గ్రౌండ్ మ్యాన్యువల్ గనులను తెరవాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల పెద్ద వాళ్లకే లాభమవుతుందని, పైగా కాలుష్యం తీవ్రమవుతుందని చెప్పారు. సగటున ఒక్కో సింగరేణి కార్మికుడు రోజుకు ఆరు టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తారని, అంటే ఒక్కో కార్మికుడు రోజుకు దాదాపు రూ.30 వేలను ప్రభుత్వానికి సంపాదించి పెడుతున్నారని వివరించారు. కానీ.. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చేది చాలా తక్కువగా ఉంటుందని, పైగా జీతంపై ప్రధాని మోదీ ఆదాయపు పన్ను కూడా విధిస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 22 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైలెవల్ కమిటీ చేసిన సిఫారసుల మేరకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా హెచ్ఎంఎస్‌తో కలిసి సింగరేణి జాగృతి పనిచేస్తుందని కవిత ప్రకటించారు. కార్మికుల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడుతామని స్పష్టం చేశారు. గత బోనస్ విషయంలో కార్మికులను కాంగ్రెస్ పార్టీ నయవంచనకు గురిచేసిందని, లాభాల్లో 33 శాతం వాటా బోనస్‌గా ఇస్తున్నామని చెప్పి అసలు లాభాలనే తక్కువ చేసి చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి



కార్మికులకు ఈ ఏడాది దసరా బోనస్‌గా లాభాల్లో 37 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ఎంఎస్ కార్మిక సంస్థ సుభాష్ చంద్రబోస్ పెట్టిన సంస్థ అని, బ్రిటీష్ హయాంలో కార్మికుల కోసం పోరాడడానికి ఏర్పాటు చేసిన సంస్థ అని, అది ఇక్కడ స్వతంత్రంగా పనిచేస్తున్నదని వివరించారు. హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అనేక కార్మిక ఉద్యమాలు చేపట్టారని, సింగరేణి కార్మికుల కోసం కొట్లాడి అధిక బోనస్ సాధించడంలో కీలక పాత్రపోషించారని కొనియాడారు. హెచ్ఎంఎస్‌తో కలిసి సింగరేణి జాగృతి కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కలయిక భవిష్యత్తులో అన్ని వామపక్ష పార్టీల అనుబంధ సంఘాల ఐక్యతకు దారితీస్తుందని చెప్పారు. కాగా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి (టీబీజీకేఎస్) తాను గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నానని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు కలిసి పనిచేయాల్సిందేనని వివరించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన వివాహానికి హాజరైన తెలంగాణ డిప్యూటీ సీఎం.. పలువురు మంత్రులు

మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన వివాహానికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరయ్యారు. తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడు ప్రసన్న కుమార్‌కు, మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన మాధవరెడ్డి కుమార్తె వెన్నెలతో వివాహమైంది. ఈ వేడుకకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలిప్యాడ్ వద్ద దిగారు. వారికి జనసేనపార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. వివాహావేడుకకు హాజరై తిరిగి వెళ్లడానికి హెలిప్యాడ్ వద్దకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పంపించిన కొండపల్లి బొమ్మలను జనసేన పార్టీ నేతలు అందజేశారు.

## మియాపూర్‌లో వ్యాపారి దారుణ హత్య

మియాపూర్: నగరంలోని మియాపూర్ పరిధిలోని హఫీజ్ పేటలో వ్యాపారి దారుణ హత్యకు గురయ్యాడు. భవన నిర్మాణ కర్రల వ్యాపారం నిర్వహిస్తున్న శ్రీనివాస్ (36)పై.. పక్క దుకాణదారు సోహైల్, అతడి మామ కత్తులతో దాడి చేసి హత్య చేశారు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు.

# పరికిణీ... ఓణీ... జత కుదిరింది!

పెళ్లివేడుకంటేఒకప్పుడుయువతులంతాలంగాఓణీల్లోసిద్ధమైపోయేవారు.అసలుమండపంలోసందడంతా వాళ్లదే. అది చూసి 'ఎవరండీ ఆ అమ్మాయి' అంటూ ఆరాలూ మొదలయ్యేవి. పెళ్లి కాని అమ్మాయిలకే పరికిణీ ఓణీ అన్న ముద్ర ఉండేది. మరి ఇప్పుడో? వయసు భేదాలే లేవు. ముఖ్యంగా వధువుల బ్రైడల్ అటైర్‌ల్లో ఒక్కటైనా పరికిణీ ఓణీ ఉండాల్సిందే! పెళ్లి కూతురుని చేసేటప్పుడో, మెహందీ సమయంలోనూ లేదంటే రిసెప్షన్‌లో అయినా ఇది లేనిదే వేడుకకి కళ రాదని భావిస్తున్నారు కూడా. సమస్యల్లా ఏది ఎంచుకోవాలనే? పరికిణీ- ఓణీ అనగానే సరిపోయిందా! పట్టు పరికిణీనా ఫ్యాన్సీదా? ఓణీలు మాత్రం తక్కువా? ఎంబ్రాయిడరీ, సిల్క్, కాంట్రాస్ట్, పట్టు, నెట్... జాబితా రాయాలే కానీ ఆప్షన్లు బోలెడు. ఎన్ని ఉన్నా తమకంటూ ప్రత్యేకత ఉండాలనుకుంటున్నారు నేటి వధువులు. వాళ్లు మనసు పడుతోంది దేని మీదో తెలుసా? ప్రతి కొన్నేళ్లకీ ఫ్యాషన్ చక్రం వెనక్కి తిరుగుతుంది అంటుంటారు ఫ్యాషనిస్టులు. అంటే... గత డిజైన్లే తిరిగి తెరమీదకి వస్తాయన్నమాట. ఒకప్పుడు అంచున్న పట్టు పరికిణీ, అదే విధంగా ఉండే బ్లవుజు, రంగు వేరైనా అంచుతో కూడిన ఓణీ... మహాలక్ష్మిల్లా ఉండేవారంటే కాదనగలమా? అదే అందాల్ని కోరుకుంటున్నారు నేటి వధువులు. పెద్ద అంచున్న పట్టు పరికిణీలూ అదే అంచుతో ఓణీలను ధరించేస్తున్నారు. ఆధునికతకోసం కాంట్రాస్ట్ రంగులు, లేసులు వంటివి జోడిస్తూ మోడరన్ మహాలక్ష్ములు అనిపించేసుకుంటున్నారు. భలేగున్నాయి కదూ! మీకూ నచ్చాయా? ఇంకేం ప్రయత్నించేయండి మరి!








## క్యాండిల్ బొకేలు...

ఇష్టమైన వాళ్లకి కానుక ఇవ్వాలంటే... ఏం ఇవ్వాలా అని ఎన్నో రకాలుగా ఆలోచిస్తాం. పూల బొకేలు ఎంత అందంగా ఉన్నా, అవి ఒక్కరోజుకే వాడిపోతాయి. ఒట్టి క్యాండిల్స్‌ని మాత్రమే కానుకగా ఇస్తే ఏం బాగుంటుంది... ఇలా సాగుతాయి మన ఆలోచనలు. ఆ అవసరం లేకుండా అందమైన పూల సొగసుల్నీ, వాటి పరిమళాన్నీ, క్యాండిల్స్‌లోని వెలుగుని కలిపి 'సెంటెడ్ ఫ్లవర్ క్యాండిల్ బొకేలు' తయారుచేస్తున్నారు. అసలైన పూల బొకేల సొగసుకి ఏమాత్రం తీసిపోని అందంతో, పరిమళాలు పంచే ఈ క్యాండిల్స్‌ని ఎవరికి కానుకగా ఇచ్చినా ప్రశంసలు అందుకోవడం పక్కా!




## మెరిసే మెహందీ!

మెహందీని ఇష్టపడని అమ్మాయిలు ఉంటారా? చేతినిండా పెట్టుకుని ఎర్రగా పండితే చూసి మురిసిపోతుంటారు. ఇదే మెహందీ చీకట్లో మెరిస్తే ఎలా ఉంటుందంటారూ? అవునండీ, చీకట్లోనూ సందడి చేసే గ్లో ఇన్ ది డార్క్ మెహందీ టాటూలు వచ్చేశాయిప్పుడు. స్టిక్కర్ల మాదిరిగా ఉండే ఈ మెహందీ టాటూలని వేసుకోవడం తేలిక, వాటర్‌ప్రూఫ్ కాబట్టి తడిచినా ఏమీ కావు. ఒక్కసారి వేసుకుంటే నాలుగు రోజుల వరకూ మెరుస్తూ సందడి చేస్తాయి. నచ్చిన డిజైన్‌ని ఎంపిక చేసుకుని, మెరిసిపోవడమే!




# షాకివ్వనున్న బంగారం ధరలు..



**న్యూఢిల్లీ:** వాషింగ్టన్, బెర్న్ మధ్య సంబంధాలు ఇటీవల క్షీణించాయి. గత వారం స్విట్జర్లాండ్ నుండి వచ్చే అన్ని గుమతులపై అమెరికా 39 శాతం సుంకాన్ని ప్రకటించిం. ఇందులో బంగారం కూడా ఉం. ఇ అమెరికా మార్కెట్‌కు స్విట్జర్లాండ్ అతిపెద్ద ఎగుమతి..అమెరికా ప్రభుత్వం ఒక కిలో, 100 ఔన్సుల బంగారు కడ్డీలపై సుంకాలు ఖించడం ప్రారంభించిం. ఫైనాన్షియల్ టైమ్స్ నివేదిక ప్రకారం.. ఈ నిర్ణయం దీర్ఘకాలిక వాణిజ్య మార్గాలను ప్రభావితం చేస్తుం. అలాగే స్విట్జర్లాండ్ నుండి అమెరికాకు బంగారం, వెండి ప్రవాహానికి అంతరాయం కలిగిస్తుం. యుఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ జూలై 31 నిర్ణయం ప్రకారం, ఈ బంగారు కడ్డీలపై ఇప్పుడున్న కేటగిరి కింద సుంకం వర్తిస్తుంది.ఈ మార్పును మొదట ఫైనాన్షియల్ టైమ్స్ నివేదించిం. అలాగే ఇ స్విట్జర్లాండ్‌పై అతిపెద్ద ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు శు్ధ కేంద్రం, అమెరికాకు బంగారం, వెండిని సరఫరా చేసే ప్రధాన సరఫరాదారు. బంగారం ధరలు వచ్చే నెలలో ఔన్సుకు 100 నుండి 150 డాలర్లు పెరగవచ్చని భావిస్తున్నారు. అదే సమయంలో భారతదేశ ఫ్యూచర్స్ మార్కెట్ 10 వేల రూపాయల వరకు పెరగవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలో ఇప్పటికే పెరుగుదల కనిపించిం. కామెక్స్ మార్కెట్లో బంగారం ధర రికార్డు స్థాయికి చేరుకుంది.స్విట్జర్లాండ్‌కు భారీ సుంకాల దెబ్బ:వాషింగ్టన్, బెర్న్ మధ్య సంబంధాలు ఇటీవల క్షీణించాయి. గత వారం స్విట్జర్లాండ్ నుండి వచ్చే అన్ని గుమతులపై అమెరికా 39 శాతం సుంకాన్ని ప్రకటించిం. ఇందులో బంగారం కూడా ఉం. ఇ అమెరికా మార్కెట్‌కు స్విట్జర్లాండ్ అతిపెద్ద ఎగుమతి. జూన్‌తో ముగిసిన 12 నెలల్లో స్విట్జర్లాండ్ అమెరికాకు 61.5 బిలియన్ల విలువైన బంగారాన్ని ఎగుమతి చేసిం. కొత్త సుంకం రేటు ప్రకారం.. ఈ పరిమాణం ఇప్పుడు దాదాపు  బిలియన్ల అదనపు సుంకానికి లోబడి ఉంటుం.ఎఫ్‌టీకి నివేదించినట్లుగా స్విస్ అసోసియేషన్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరర్స్ అండ్ ట్రేడర్స్ ఆఫ్ ప్రెషియస్ మెటల్స్ అధ్యక్షుడు క్రిస్టోఫ్ వైల్డ్ ఈ నిర్ణయాన్ని అమెరికాతో స్విట్జర్లాండ్ బంగారు వాణిజ్యానికి "మరో ఎదురుదెబ్బ" అని అభివర్ణించారు. స్విస్ శు్ధ కర్మాగారాల ద్వారా తిరిగి కరిగించి అమెరికాకు ఎగుమతి చేసిన విలువైన లోహాలను సుంకం లేకుండా రవాణా చేయవచ్చనే అభిప్రాయం ప్రబలంగా ఉందని వైల్డ్ అన్నారు. అయితే వివిధ బంగారు ఉత్పత్తులకు కస్టమ్స్ కోడ్ వర్గీకరణ ఎల్లప్పుడూ ఖచ్చితమైన కాదు.ఆవారం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,03,040 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,450 ఉం. ఇక వెండి ధర కిలో రూ.1,17,000 ఉంది.

# ఆన్‌లైన్ ఫుడ్ డెలవరీలో కొత్త మోసం..!



**న్యూఢిల్లీ:**తాజాగా వైరల్ అవుతున్న వీడియో ప్రకారం, ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్ చేసేటప్పుడు కొత్త మోసం జరుగుతోం. డెలివరీ బాయ్ ప్రమాదానికి గురయ్యాడని అబద్ధం చెప్పి, ఆర్డర్ రద్దు చేసి, కస్టమర్‌కు రీఫండ్ వస్తుం. తర్వాత డెలివరీ బాయ్ నేరుగా కస్టమర్ నుంచి డబ్బులు తీసుకుంటాడు.ఈ రోజుల్లో అందరూ ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేస్తున్నారు. మీరు కూడా అలాగే చేస్తుంటే, కొంచెం జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే మార్కెట్లో కొత్త స్కామ్ వెలుగు చూసిం. ఈ మోసం చాలా సైలెంట్‌గా జరుగుతోం. ఈ స్కామ్ గురించి తెలుసుకుంటే.. అది కేవలం సిస్టమ్ లోపం అని మీరు అనుకుంటారు. కానీ వాస్తవానికి ఇది రెస్టారెంట్‌కు హాని కలిగించే, కస్టమర్‌లను తప్పుదారి పట్టించే ఉచ్చు.తాజాగా సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోం. దీనిలో ఒక కంటెంట్ సృష్టికర్త తనతో జరిగిన సంఘటనను అందరితో పంచుకున్నాడు. అ కాస్త వైరల్ అయిం. ఆ వీడియోలో.. నేను నా కోసం పిజ్జా ఆర్డర్ చేశాను. 15-20 నిమిషాల తర్వాత డెలివరీ బాయ్‌కి ప్రమాదం జరిగిందని మాకు కాల్ వచ్చిం. కాబట్టి రెస్టారెంట్ నేరుగా ఆర్డర్ డెలివరీ చేస్తుందని అతను చెప్పాడు. దీని తర్వాత నేను స్వయంగా రెస్టారెంట్ వారిని సంప్రదించాను, అక్కడ మేం డైరెక్ట్ డెలివరీ చేయమని నాకు సమాధానం వచ్చిం. ఇ విన్న తర్వాత నాకు కొంచెం అనుమానం వచ్చిం. దీని తర్వాత అతను స్విగ్గీ కస్టమర్ కేర్‌తో మాట్లాడాడు. ఆ తర్వాత నాకు సమాధానం వచ్చిం. ఆర్డర్ పూర్తి కాలేదు, కాబట్టి మొత్తం డబ్బు తిరిగి ఇచ్చారు. కొద్ది సేపటి తర్వాత డెలవరీ బాయ్ పిజ్జా తీసుకొని వచ్చాడు.మీకు రీఫండ్ వచ్చి ఉంటుం.. ఇప్పుడు మీరు నాకు పిజ్జా డబ్బులు ఇచ్చేసి ఈ ఆర్డర్ తీసుకోండి సార్ అని పిజ్జా డెలవరీ బాయ్ అన్నాడు. కస్టమర్‌కు అనుమానం వచ్చి రెస్టారెంట్‌కు కాల్ చేశాడు. ఆ రెస్టారెంట్ మేనేజర్ మాత్రం డబ్బు చెల్లించకండి.. పిజ్జా తీసుకోండి అని కస్టమర్‌కు చెప్పడంతో అతనికి అసలు విషయం అర్థమైం. ప్లాట్‌ఫామ్ ద్వారా కస్టమర్ నుండి ఆర్డర్ తీసుకొని.. దానిని యాక్సిడెంట్ అనే అబద్ధంతో రద్దు చేస్తారు. కస్టమర్‌కి కంపెనీ నుంచి రీఫండ్ వస్తుం. తరువాత యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పిన డెలివరీ బాయ్ ఆ ఫుడ్‌ను కస్టమర్‌కు ఇచ్చి, అతని నుంచి నేరుగా డబ్బును తీసుకుంటున్నాడు. ఇ కంపెనీకి వెళ్లదు.. డెలవరీ బాయ్ జేబులోకి వెళ్తుంది. అతను యాక్సిడెంట్ అని అబద్ధం చెప్పి.. కంపెనీని మోసం చేస్తున్నాడు.

# ఐదు రోజుల్లో డైమండ్ లీగ్

## నీరజ్, నదీమ్ పోరు లేనట్టేనా..!





**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత భారత బడిసె వీరుడు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్ ఎదురుపడింది లేదు. త్వరలోనే సెలేసియా డైమండ్ లీగ్‌లో దాయాది అథ్లెట్లు 'నువ్వానేనా' అన్నట్టు జావెలిన్‌ను విసురుతారని అభిమానులు అనుకున్నారు. కానీ, నిర్వాహకులు ప్రకటించిన తొలి జాబితాలో ఇద్దరి పేర్లు లేకపో వడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఆగస్టు 16 న సెలిసియా డైమండ్ లీగ్ మొదల వ్వనుం. టోర్నీకి మరో ఐదు రోజులే ఉండడంతో ఆదివారం నిర్వాహకులు అథ్లెట్ల జాబితాను వెల్లడించారు. అందులో నీరజ్, అర్షద్‌ల పేర్లు మాత్రం లేవు. జులియన్ వెబర్, జులియస్ ఎగో, అండర్సన్ పీటర్స్ వంటి స్టార్లు బరిలో ఉన్నట్టు ఆర్గనైజర్స్ తెలిపారు. అయితే.. జూలైలోనే ఈ లీగ్ షెడ్యూల్ వచ్చిం. దాంతో.. యూరప్‌లో జరుగబోయే ఈ టోర్నీలో నీరజ్, నదీమ్‌ల మధ్య హెూరాహెూరీ బడిసె ఫైట్ ఉంటుందని భావించారంతా. కానీ, అధికారిక జాబితాలో చోప్రా పేరు లేకపోవడంతో అతడు ఈ టోర్నీలో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి.పాక్ అథ్లెట్ నదీమ్ ఈమధ్యే లండన్‌లో కాలిపిక్క కండరాలకు సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం కోలుకుంటున్న అతడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ మీద దృష్టిసారించాడని అతడి కోచ్ సల్మాన్ భట్ వెల్లడించాడు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా 'నీరజ్ చోప్రా క్లాసిక్'లో నదీమ్ పోటీపడలేదు. ఆ తర్వాత 90 మీటర్ల మార్క్ అందుకొని చోప్రా విజేతగా నిలిచిన జరిగిన 'దోహ డైమండ్ లీగ్'లోనూ నదీమ్ పాల్గొనలేదు.తలపడేది వీళ్లే.. జులియన్ వెబర్ (జర్మనీ), జులియస్ ఎగో(కెన్యా), రొడ్రిక్ జెన్కీ డీన్ (జపాన్), అండ్రియాన్ మర్దారే(మాల్డోవా), సిప్రియన్ రిజ్‌గోల్డ్ (పొలాండ్), అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), కెశొర్న్ వాల్‌కాట్(ట్రినిడాడ్ టొబాగో).

# డకెట్ సవాల్‌ను స్వీకరించా

## అందుకే అలా వీడ్కోలు పలికాను ఓవల



**న్యూఢిల్లీ:** అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం ఖించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పంంచాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పలకానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాల్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికించాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మంచి రికార్డు ఉం. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదులు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచేయి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నా. నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని నాతో అన్నాడు.అతడి మాటలు విన్నాక నాలో మరింత కసి పెరిగింది. అలానా అయితే చూద్దాం అనుకున్నా. 'నువ్వు మిస్ అయితే నేను వికెట్ల పడగొడుతా' అని డకెట్‌తో చెప్పాను. అలా చెప్పినట్టే.. అతడి వికెట్ తీశాను. ఇంగ్లిష్ ఓపెనర్ నిరాశగా పెవియన్ వెళ్తుంటే అతడి భుజంపై వేసి.. ప్రతిసారి నువ్వు విజయం సాధించలేవు. ఈసారి నేను గెచాను అని సరదాగా అన్నాను. నా మాటల్ని డకెట్ కూడా స్పోర్టివ్‌గానే తీసుకున్నాడు' అని తమ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణను ఆకాశ్ వెల్లడించాడు.భారత జట్టు రెండో ఇన్నింగ్స్‌లో నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన ఆకాశ్.. అద్భుతమైన ఆటతో అలరించడమే కాదు టెస్టుల్లో తొలి అర్ధ శతకం సాధించాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు విలువైన 107 రన్స్ జోడించాడీ స్పీడ్‌గన్. ఇంగ్లండ్ పర్యటనలో 13 వికెట్లతో రాణించిన ఆకాశ్ స్వదేశం వచ్చాక తన డ్రీమ్ కారు కొన్నాడు. రాఖీ పండుగ రోజున తన సోదరీమణులతో కలిసి టయోటా ఫార్చునర్ కారు కొనుగోలు చేశాడీ పేసర్.

# కోహ్లీ, డివిలియర్స్‌తో వాట్సాప్ చాట్

## పోలీసులకు పట్టబడిన అభిమాని..!



**ఛత్తీస్‌గఢ్:** క్రికెటర్లకు వీరాభిమానులు చాలామందే ఉంటారు. తమ అభిమాన ఆటగాళ్లను స్టేడియంలో చూసి మురిసిపోయేవాళ్లు కొందరైతే.. మరికొందరు భద్రతా వలయాన్ని దాటి మైదానంలోకి పరుగెత్తుతూ వెళ్లి తమ హీరోను హగ్ చేసుకుంటారు. అంతేతప్ప వాళ్ల ఫోన్ నంబర్‌గానీ, వాళ్లతో ముఖాముఖిగానీ సాధ్యం కావు. కానీ, ఒక కుర్రాడు మాత్రం ఏకంగా విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ వంటి స్టార్లతో నేరుగా వాట్సాప్‌లో సందేశాలు పంపాడు. మారుమూల పల్లెటూరుకు చెందిన అతడికి ఇదంతా ఎలా సాధ్యమైందంటే..? ఛత్తీస్‌గఢ్‌కు చెంన మనిష్ బిసి ఒకరోజు తమ ప్రాంతంలోని మొబైల్ దుకాణంలో ఒక సిమ్ కార్డు కొన్నాడు. ఆ సిమ్ నంబరే అతడికి క్రికెట్ దిగ్గజాలతో మాట్లాడే అవకాశం కల్పించిం. ఇంతకూ ఆ నంబర్ ఎవరిదంటే.. ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ది. మనిష్ తన స్నేహితుడు ఖెమ్రాజ్ సాయంతో వాట్సాప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. తీరా.. ప్రొఫైల్ ఫొటో చూస్తూ రజత్ పాటిదార్‌ది ఉం. అయితే.. అతడు సరేలే అని అనుకున్నాడు. కానీ, ఆర్సీబీ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, యశ్ దయాల్.. తదితరుల పేర్లతో నుంచి తనకు సందేశాలు రావడంతో మనిష్ సంతోషం పట్టలేకపోయాడు. రెండు వారాలు అతడు తన స్నేహితుడితో కలిసి క్రికెట్ స్టార్లతో చిట్‌చాట్ చేశాడు. అయితే.. బదులిచ్చే క్రమంలో అతడు వాడిన భాష చూసి ఆర్సీబీ ఆటగాళ్లకు అనుమానం వచ్చిం.ఇదే విషయం పాటిదార్ దృష్టికి రాగా.. అతడు మధ్యప్రదేశ్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో, రంగంలోకి గిన సైబర్ సెల్ టీమ్ త్వరగానే మనిష్ జాడను కనిపెట్టిం. టెలికామ్ నిబంధనల ప్రకారం ఆ నంబర్‌ను మళ్లీ యాక్టివేట్ చేసి.. అమ్మినట్టు సైబర్ బృందం గ్రహించిం. ఇదే విషయంపై గరియబంద్ ఎస్పీ మాట్లాడుతూ.. 'కంపెనీ నిబంధనల ప్రకారం ఒక సిమ్ నంబర్‌ను ఆరు నెలలు నిరుపయోగంగా ఉంచుతారు. ఆ తర్వాత కొత్త వినియోగదారులకు ఆ నంబర్‌ను కేటాయిస్తారు. ఇప్పుడు ఆ సిమ్‌ను మళ్లీ పాటిదార్‌కే అందజేశాం' అని వెల్లడించాడు. ఎట్టకేలకు సమస్య పరిష్కారం కావడంతో ఆర్సీబీ సారథి ఊపిరిపీల్చుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆర్సీబీ సారథిగా వ్యవహరించిన పాటిదార్ తమ జట్టు టైటిల్ కరువు తీర్చాడు. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించిన బెంగళూరు తొలిసారి ఐపీఎల్ ఛాంపియన్‌గా అవతరించింది.

# టీ20లో అత్యధిక సిక్సర్లు..

## వార్నర్ 16 ఏళ్ల రికార్డు బ్రేక్.!



**సిడ్నీ:** పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారిన టిమ్ డేవిడ్ మరో రికార్డు బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో  వేగవంతమైన సెంచరీతో రికార్డు నెలకొ్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి డేవిడ్ వార్నర్‌ను అధిగమించాడు. 16 ఏళ్లుగా డేవిడ్ భాయ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును బద్ధలు కొట్టాడు డేవిడ్. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొ టీ20లో ఈ యంగ్‌స్టర్ ఈ మైలురాయికి చేరువయ్యాడు.మూడు టీ20ల సిరీస్ ఆరంభ పోరులో టిమ్ డేవిడ్ తన ఉగ్రరూపం చూపించాడు. డార్విన్‌లోని మర్రార క్రికెట్ మైదానంలో కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవడమే కాదు రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 7.4 ఓవర్లకే ఆరు వికెట్లు పడిన వేళ సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ 52 బంతుల్లోనే 83 రన్స్ బాదాడు డేవిడ్. తన విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ యంగ్‌స్టర్ ఏకంగా ఎనిమిది సిక్సర్లు కొట్టాడు. దాంతో, ఆసీస్ పోరాడగలిగే స్కోర్ చేయగా.. ప్రొటీస్ జట్టుపై 2009లో ఆరు సిక్సర్లతో వార్నర్ నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది.డేవిడ్ హస్సీ, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్‌లు సైతం ఆరేసి సిక్సర్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. హసీ 2009లో మెల్‌బోర్న్ మైదానంలో .. 2023లో దర్బన్‌లో జరిగిన టీ20లో మార్ష్ ఈ ఘనత సాధించగా.. రెండు రోజుల్లోనే హెడ్ ఆరు సిక్సర్లతో 91 రన్స్‌తో రికార్డు సమం చేశాడు.37 బంతుల్లోనే..ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన టిమ్ డేవిడ్ జూలై 26న టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు.  వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరఫున వేగవంతవైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకున్నాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్‌పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది.

# సెకండ్ ఇన్నింగ్స్‌లో సెగలు రేపుతానంటున్న సీనియర్ బ్యూటీ



టాకీస్: సెకండ్ ఛాన్స్ కోసం.. సెకండ్ ఇన్నింగ్స్ కోసం సాయశక్తులా ప్రయత్నిస్తున్నారు ఓ బ్యూటీ. ఒక్కసారి పడితే మళ్ళీ పుంజుకోవడం కష్టం. ఇప్పుడున్న పోటీలో హీరోయిన్లు రెండేళ్లు కనబడకపోతే ఇంక అంతే. ఈ పోటీలో కూడా తన లక్ పరీక్షించుకుంటున్నారు ఓ బ్యూటీ. మరోసారి సత్తా చూపించాలని వీలైనన్ని ప్రయత్నాలు చేస్తుంది.

ఓ టైమ్‌లో ఏ సినిమాకు డేట్స్ ఇవ్వాలో కూడా తెలియనంత బిజీగా ఉన్న పూజా హెగ్డే.. ఇప్పుడు ఏ సినిమాకు డేట్స్ ఇద్దామా అని వేచి చూస్తున్నారు. హీరోయిన్‌గా కమిటైన పూరీ జగన్నాథ్ జనగణమనతో పాటు గాంజా శంకర్ సినిమాలు ఆగిపోవడం.. కార్తిక్ దండు, చైతూ సినిమా నుంచి తప్పించడంతో పూజా కెరీర్ తెలుగులో పూర్తిగా గాడి తప్పింది. టాలీవుడ్ పట్టించుకోకపోవడంతో తమిళం, హిందీపై ఫోకస్ చేస్తున్నారు పూజా. ఈ మధ్యే తమిళంలో సూర్యతో నటించిన రెట్రో డిజాస్టర్ కావడం పూజాకు మరో దెబ్బ. తను గ్యాప్ తీసుకోలేదని.. అలా వచ్చిందంటున్నారు ఈ బ్యూటీ. తెలుగులో ఈ మధ్యే ఓ సినిమా సైన్ చేసారు పూజా. దుల్కర్ సల్మాన్‌తో ఓ సినిమా చేస్తున్నారు.. ఈ మధ్యే సినిమా మొదలైంది. తమిళంలో చాలా బిజీగా ఉన్నారు పూజా. రజినీకాంత్ కూలీ, విజయ్ జన నాయగన్ సినిమాల్లోనూ నటిస్తున్నారు. వీటితో కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. హిందీలోనూ ఆఫర్స్ పర్లేదు. తెలుగులో ఒక్కటంటే ఒకే సినిమా చేతిలో ఉంది.. మరో రెండు చర్చల దశలో ఉన్నాయి. అందులో ఒకటిప్పుడు ఫైనల్ అయ్యేలా కనిపిస్తుంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నితిన్ హీరోగా ఓ స్పోర్ట్స్ డ్రామా రెడీ అవుతుంది. ఇందులో హీరోయిన్‌గా పూజా హెగ్డేను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇష్క్ తర్వాత విక్రమ్, నితిన్ కాంబినేషన్‌లో రానున్న సినిమా ఇది. దుల్కర్ సల్మాన్, నితిన్ సినిమాలతో మరోసారి తెలుగులో బిజీ అవ్వాలని చూస్తున్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ..!



టాకీస్: పవన్ కల్యాణ్ ఇటీవలే హరిహరవీరమల్లు పార్టు 1 సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలపై తన ఫోకస్ అంతా పెట్టాడు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం పక్కా అని ధీమాగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, ఫాలోవర్లు. వీటిలో సుజిత్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ దర్శకత్వంలో టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఉస్తాద్ భగత్ సింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించి మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారట. ఓజీ విడుదల అయ్యే వరకు ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్‌ను మొదలు పెట్టొద్దని ఫిక్స్ అయ్యారని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది.

తాజా టాక్ ప్రకారం ఓజీ విడుదలయ్యాకే ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ కానున్నాయి. అంతేకాదు ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ సింగిల్‌ను అక్టోబర్ తొలి లేదా రెండో వారంలోలాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ లెక్కన ఓజీ ఒక్కసారి థియేటర్లలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆ మేనియా నుంచి అభిమానులు బయట పడ్డాక ఉస్తాద్ భగత్ సింగ్ సందడి మొదలు కానుందన్నమాట. ఏదైమైనా పవన్ కల్యాణ్ టీం అభిమానులకు గ్యాప్ లేకుండా వినోదాన్ని అందించాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వార్తలు చెప్పకనే చెబుతున్నాయి.

## 17 రోజుల్లో రూ.175 కోట్లు..

### బాక్సాఫీస్‌పై 'మహావతార్ నరసింహ' విధ్వంసం



టాకీస్: హిందూ మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో యానిమేటెడ్ చిత్రంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించిన చిత్రం 'మహావతార్ నరసింహ' కన్నడ టాప్ బ్యానర్ హెూంబలే ఫిల్మ్ నుంచి వచ్చిన ఈ చిత్రం ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగులో మంచి కలెక్షన్లు సాధించడమే కాకుండా తాజాగా రూ. 175 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. దీంతో యానిమేటెడ్ వెర్షన్‌లో వచ్చి ఇండియన్ సినిమాలలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా మూవీ రికార్డును నమోదు చేసింది.

హెూంబలే ఫిల్మ్స్‌తో కలిసి క్లీమ్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం జూలై 25న విడుదలైంది. హిందూ పురాణాల ఆధారంగా రూపొందించిన ఈ యానిమేటెడ్ చిత్రం విష్ణువు దశావతారాల గురించి ఏడు భాగాలుగా రూపొందించే 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో మొదటిది. ఈ సినిమాకు అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించాడు.

## విజయ్ దేవరకొండతో హరీశ్ శంకర్ మూవీ..

### కెరీర్ నాశనం చేసుకోవద్దంటూ ఫ్యాన్స్ విజ్ఞప్తి



టాకీస్: కింగ్‌డమ్ సినిమాతో ఇటీవలే హిట్‌ని అందుకున్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ త్వరలో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ విషయంపై విజయ్ దేవరకొండ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని, విజయ్ తన కెరీర్‌ను నాశనం చేసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దర్శకుడు హరీశ్ శంకర్‌కి గబ్బర్ సింగ్ తర్వాత చెప్పుకోదగిన స్థాయిలో పెద్ద హిట్ రాలేదన్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌తో సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా విజయం అందుకున్న కూడా హరీశ్‌కి పెద్దగా పేరు రాలేదు. ఇక రీసెంట్‌గా అతడి దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజ కెరీర్‌తో పాటు టాలీవుడ్ టాప్ టెన్ డిజాస్టర్లలో ఒకటిగా నిలిచింది. దీంతో హరీశ్ శంకర్ ఎవరితో సినిమా అనౌన్స్ చేస్తున్నాడు అంటే చాలు ఆ సినిమా డిజాస్టర్ అవుతుంది అనే టాక్ ముందే వస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం కూడా సనాతన ధర్మం అనే కాన్సెప్ట్‌తో రాబోతుండడంతో ఈ చిత్రం కూడా పవన్ కెరీర్‌లో మరో అట్టర్ ఫ్లాప్‌ని నమోదు చేస్తుందని నెటిజన్లు తెలుపుతున్నారు. ఇదిలావుంటే హరీశ్ శంకర్ త్వరలోనే విజయ్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నాడు అనే వార్తలు వస్తుండటంతో రౌడీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. విజయ్ తన కెరీర్‌ని తనే నాశనం చేసుకున్న ఇంత బాధపడం కానీ ఇలా చేయకండి అంటూ కామెంట్లు పెడుతున్నారు.

ప్రస్తుతం హరీశ్ శంకర్ పవన్ కళ్యాణ్ హీరోగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత విజయ్ దేవరకొండతో సినిమా ఉండవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా ఏమైంది

### క్లారిటీ ఇచ్చిన రామ్



టాకీస్: టాలీవుడ్‌లో యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరోగా పేరు సంపాదించుకున్న రామ్ పోతినేనికి అందం, అభినయం, మాస్ క్రేజ్ అన్నీ ఉన్నాయి. కానీ కథల ఎంపిక విషయంలో జరుగుతున్న పొరపాట్లు అతన్ని స్టార్ హీరోల జాబితాలోకి తీసుకెళ్లడంలో అడ్డుపడుతున్నాయి. టైర్-2 హీరోలలో టాప్ ప్లేస్ దక్కించుకునే అన్ని అర్హతలూ ఉన్నా, ఇప్పటికీ రామ్ ఆశించిన స్థాయికి చేరుకోలేకపోతున్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తర్వాత రామ్ కు ఒక హిట్టు పడలేదు. ఆ సినిమా విజయం చూసి మాస్ బాట పట్టిన రామ్, అదే ట్రాక్‌లో వరుసగా ఫ్లాపులు చవిచూశారు. ఈ పరాజయాల వల్ల ఇప్పుడు మళ్లీ తన పాత స్టైల్‌కి, లవ్ స్టోరీల వైపు మళ్లారు.

ప్రస్తుతం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో గుర్తింపు పొందిన దర్శకుడు మహేష్ బాబు పచ్చిగోల దర్శకత్వంలో ఓ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో నటిస్తున్నారు రామ్. ఈ సినిమా పేరు ఆంధ్రా కింగ్ తాలూకా. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా, ప్రముఖ నటుడు ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉన్నా, మేకర్స్ నుంచి ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో రామ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'పరదా' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా హాజరైన రామ్, అక్కడ అభిమానుల సందడి మధ్య స్టేజ్ మీద మాట్లాడారు. ఈలలు, అరుపులు పెడుతూ ఫ్యాన్స్ హడావిడి చేయడంతో, "ఇది మన సినిమా ఈవెంట్ కాదు, మన సినిమా ఈవెంట్‌లో మాట్లాడుకుందాం" అంటూ వారిని సున్నితంగా కూల్ చేశారు. అయితే ఆ ఈవెంట్‌లో యాంకర్ నుంచి వచ్చిన ప్రశ్న.."ఆంధ్రా కింగ్ తాలూకా అప్డేట్ ఎప్పుడొస్తుంది?" అన్నదానికి, రామ్ సీరియస్‌గా స్పందిస్తూ, "పరదా సినిమా విడుదలకి ముందే (ఆగస్టు 22కి ముందు) మా సినిమా నుంచి అప్డేట్ ఇస్తాం" అని ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు.

## 'కాగితం పడవలు' గ్లింప్స్ విడుదల

### గుండెను తాకే ప్రేమకథకు నాంది



టాకీస్: దర్శకుడు ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న అందమైన ప్రేమకథా చిత్రం 'కాగితం పడవలు'. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి, వెంకట్రాజులు, గాయిత్రమ్మ అంజనప్ప ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని చిత్రబృందం విడుదల చేసింది. చాలా దూరం వెళ్ళిపోయావు గోదావరి. నిన్ను ఎక్కడ వదిలేశానో అక్కడే నిలబడి ఉన్నాను రామ్ అని గ్లింప్స్‌లో వినిపించే డైలాగ్‌లు ఎమోషనల్‌గా ఆకట్టుకుంటున్నాయి. తీరంలో ఒక జంట కలుసుకోవడం, అందమైన విజువల్స్, నేపథ్య సంగీతం సినిమాకి అదనపు ఆకర్షణగా నిలిచాయి.

దర్శకుడు ఎంజీఆర్ తుకారాం ఈ చిత్రాన్ని అద్భుతమైన భావోద్వేగాలతో, హృదయాన్ని తాకే కథనంతో, అందమైన విజువల్స్‌తో తీర్చిదిద్దినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ గ్లింప్స్ వీడియో వైరల్‌గా మారింది. భవిష్యత్తులో విడుదల కాబోయే ప్రచార కంటెంట్‌పై ఇది మంచి అంచనాలను పెంచింది. ఈ చిత్రానికి ఏఐఎస్ నౌఫల్ రాజా సంగీతాన్ని అందిస్తుండగా, రుద్రసాయి జానా డీఓపీగా వ్యవహరిస్తున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను జెస్విన్ ప్రభు చూసుకుంటున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.